




APTEL/2015/65279

Postal Reg.No. MPM/L22/VNEWS/22-24


# V న్యూస్

మన ఊరు - మన వార్తలు

తెలుగు దినపత్రిక


e-mail : vnewsmachilipatnam@gmail.com

e-mail : vnewsindia@gmail.com








సంపుటి :9 సంచిక : 213 మచిలీపట్నం, విజయవాడ, కాకినాడ, గుంటూరు, ఖమ్మం, వైఎస్ఆర్ కడప, ఒంగోలు, పొట్టి శ్రీరాములు నెల్లూరు 08-01-2023 ఆదివారం పేజీలు :4 వెల : రూ.3/-







# అర్చకుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : సీఎం జగన్



**అమరావతి:** అర్చకులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. అర్చక సంక్షేమంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అర్చకులకు వంద శాతం వైద్య ఖర్చులు తిరిగి చెల్లింపునకు నిర్ణయం తీసుకున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు.

తక్షణమే అమల్లోకి వచ్చేలా అధికారులను మంత్రి ఆదేశించారు. అర్చకుల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, అర్చకులకు వంద శాతం వైద్య ఖర్చులు చెల్లిస్తామని ఆయన వెల్లడించారు. దీని ద్వారా అర్చకులకు మేలు జరుగుతుందని మంత్రి తెలిపారు.

# ఏపీలో సంక్రాంతి సెలవుల్లో మార్పులు.. విద్యాశాఖ ఉత్తర్వులు

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలలకు సంక్రాంతి సెలవుల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తొలుత ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. సెలవులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల నుంచి రాష్ట్ర విద్యాశాఖకు పలు వినతులు రావడంతో తాజాగా సెలవుల్లో ప్రభుత్వం మార్పులు చేసింది. ఈ నెల 12 నుంచి 18 వరకు



పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ఇస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ సురేశ్ కుమార్ తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పుడు మారిన షెడ్యూల్ ప్రకారం 19న పాఠశాలలు పునఃప్రారంభమవుతాయి. అయితే, తాజా షెడ్యూల్‌లో ఒక రోజు అదనంగా సెలవు ప్రకటించిన కారణంగా మరో సెలవు రోజున పనిదినంగా మార్చనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.






# ఆంక్షల సడలింపు వల్ల కొత్త సంవత్సరం వేళ చైనాలో 'గ్రేట్ మైగ్రేషన్'



**బీజింగ్ :** ఇంతకాలం జీరో కోవిడ్ విధానంతో ప్రజలను ఆంక్షల చట్రంలో ఉంచిన చైనా.. ఇటీవల వాటిని సడలించింది. కరోనా కేసులు పెరుగుతోన్న తరుణంలో దానిని ఆకస్మికంగా ఎత్తివేయడంతో వైరస్ ఉధృతి చూపిస్తోంది. ఈ సమయంలోనే ఆ దేశం లూనార్ న్యూయర్ వేడుకలు(జనవరి 22) జరుపుకోనుంది. ఇందుకోసం ప్రజలు భారీగా ప్రయాణాలు చేయనున్నారు. సొంతూళ్లకు వెళ్లనున్నారు. 2020 తర్వాత ప్రయాణాలపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో శనివారం నుంచి రానున్న 40 రోజుల్లో కోట్లాది మంది రాకపోకలు సాగించనున్నారు. దాంతో ప్రయాణికుల సంఖ్య 200 కోట్లకు చేరుకుంటుందని చైనా రవాణా మంత్రిత్వ శాఖ అంచనా వేసింది.

కాగా, ఈ అంచనాలపై ప్రజల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది. మూడు సంవత్సరాల తర్వాత తొలిసారి ప్రయాణాలపై ఆంక్షలు లేకపోవడంతో కొందరు ఊపిరిపీల్చుకుంటున్నారు. తమ వారితో కొత్త సంవత్సరం వేడుకలు చేసుకోవచ్చని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కరోనా వ్యాప్తి దృష్ట్యా తాము ఊరు వెళ్లమని మరికొందరు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. నగరాల నుంచి తమ సొంతూళ్లకు ప్రజలు భారీగా వెళ్తారన్న అంచనాల మధ్య గ్రామాలకు కూడా వైరస్ సోకుతుందని ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. వైద్య సదుపాయాల కొరత ఉన్న దగ్గర కరోనా విజృంభిస్తే.. పరిస్థితులు మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు.

**విమర్శకులగొంతునొక్కుతున్న చైనా..**

తాను అనుసరిస్తోన్న కొవిడ్-19 విధానాలపై విమర్శలు చేసే వారిని చైనా ఆంక్షల్లో బంధిస్తోంది. ఇప్పటివరకు సుమారు వెయ్యిమంది విమర్శకుల సోషల్ మీడియా ఖాతాలను సస్పెండ్ చేసింది/మూసివేసింది. అక్కడి వీబో సోషల్ మీడియా వెల్లడించిన వివరాల ప్రకారం.. 12,854 ఉల్లంఘనలు వెలుగులోకి వచ్చాయి. దాంతో 1,120 ఖాతాలపై తాత్కాలిక/శాశ్వత నిషేధం విధించినట్లు చెప్పింది.

# హైదరాబాద్‌కు ఈనెల 19న ప్రధాని మోదీ రాక.. వందే భారత్ రైలు ప్రారంభం

**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 19న హైదరాబాద్‌కు విచ్చేస్తున్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలును జెండా ఊపి ప్రారంభించనున్నారు. ప్రధాని మోదీ ప్రారంభించిన అనంతరం భారతీయ రైల్వేకు ప్రత్యేక ఆకర్షణగా మారిన వందే భారత్ రైలు సికింద్రాబాద్– విజయవాడ మధ్య పరుగులు పెట్టనుంది. దీంతో పాటు మరికొన్ని రైల్వే ప్రాజెక్టులకు కూడా ప్రధానమంత్రి నరేంద్రమోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసేందుకు వీలుగా రైల్వే శాఖ సన్నాహాలు చేస్తోంది.

కాజీపేటలో నిర్మించ తలపెట్టిన పీరియాడికల్ ఓవర్ హాలింగ్ వ్యాగన్






వర్క్‌షాప్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్ పనులను రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్ కొద్ది రోజుల క్రితమే ఖరారు చేసింది. ఆ పనులకు ప్రధాని శంకుస్థాపన చేసే అవకాశముంది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులకు సంబంధించి రూ.700 కోట్ల ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లు ఇటీవలే ఖరారయ్యాయి. ఈ పనులు ప్రధానిమోదీ చేతులమీదుగా ప్రారంభించేలా రైల్వేశాఖ ఆలోచన చేస్తోంది. సికింద్రాబాద్–మహబూబ్ నగర్ రెండో లైన్ పనులు పూర్తయినందున ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టును జాతికి అంకితం చేసే అవకాశం ఉంది. వందే భారత్ రైలుతో పాటు ఈ 3 పనులకు కూడా రైల్వే శాఖ శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. వీటి ప్రారంభం తర్వాత మోదీ బహిరంగసభ కూడా ఉంటుందని భాజపా నేతలు భావిస్తున్నారు.






# ఇది రాజకీయ యాత్ర కాదు : జైరాం



**హరియాణా :** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు విపక్షాలన్నీ ఏకమయ్యేందుకు కసరత్తు జరుగుతోంది. విపక్షాల ఐక్య వేదికకు కాంగ్రెస్ నేతృత్వం వహించాలని కొన్ని పార్టీలు అభిప్రాయపడుతుండగా.. అందుకు కొన్ని పార్టీలు నిరాకరిస్తున్నాయి. ముఖ్యంగా ప్రధానిమంత్రి అభ్యర్థి ఎవరనేది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర' చేపట్టారు. ప్రజలతో మమేకం అవుతున్నారు. అయితే, రాబోయే ఎన్నికల్లో ప్రధాని అభ్యర్థిగా రాహుల్‌ను చూపడమే ఈ యాత్ర లక్ష్యమా? అంటూ విలేకరుల నుంచి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్‌కు ప్రశ్న ఎదురైంది. దీన్ని ఆయన సున్నితంగా తోసిపుచ్చారు. ఇది ఎన్నికల యాత్ర కానేకాదని చెప్పారు. హరియాణాలోని కర్నాల్‌లో విలేకరులతో ముచ్చటించారు.

"రాబోయే ఎన్నికల్లో ప్రధాని మంత్రి అభ్యర్థిగా చూపడం 'భారత్ జోడో యాత్ర' లక్ష్యం కానే కాదు. వ్యక్తిగత యాత్ర అసలే కాదు. ఇది కాంగ్రెస్‌పార్టీ సైద్ధాంతిక యాత్ర. ఎన్నికలకు దీనికి సంబంధమే లేదు" అని చెప్పారు. "యాత్రలో దాదాపు 200 మంది భారత యాత్రీలు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ దీన్ని చేపట్టింది. చాలా మంది కార్యకర్తలు దీంట్లో పాల్గొంటున్నారు. అయితే, యావత్ దేశం దృష్టి రాహుల్ గాంధీపైనే ఉంది. అయినంత మాత్రన ఇది వ్యక్తిగత యాత్ర కాదు. ప్రధాని మంత్రి అభ్యర్థిగా రాహుల్‌ను చూపే ప్రయత్నం కాదు" అని జైరాం రమేశ్ అన్నారు. ఆర్థిక అసమానతలు, సమాజంలో నాటుకున్న విద్వేషం, రాజకీయ నిరంకుశత్వాన్ని ఎండగట్టడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశం అని చెప్పారు. నిత్యం ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వారితో రాహుల్ మమేకం అవుతున్నారని జైరాం రమేశ్ చెప్పారు. అలాంటి యాత్రను ఎన్నికల యాత్రగా అభివర్ణించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. సెప్టెంబర్ 7న తమిళనాడులో ప్రారంభమైన ఈ యాత్ర జనవరి 30న కశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ముగియనుంది.






# ప్రజల పట్ల అందరూ బాధ్యతగా ఉండాల్సిందే: మంత్రి బొత్స



**అమరావతి :** జీవో నంబర్ వన్‌పై విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు ముందు దాన్ని క్షుణ్ణంగా చదువుకోవాలని మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. పదేపదే విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు అసలు ఆ జీవోను ఇప్పటిదాకా చదివాయా అంటూ? ప్రశ్నించారు. అందులో రోడ్‌షోలు, ర్యాలీలు నిషేధమని ఎక్కడుందో చెప్పాలని కోరారు.

ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. రోడ్లపై బహిరంగ సభలు పెట్టొద్దని మాత్రమే చెప్పాం. అవసరమైతే అనుమతి తీసుకొని బహిరంగ సభలు పెట్టుకోవచ్చు. జీవో నంబర్ వన్ అన్ని పార్టీలకు వర్తిస్తుంది. వైఎస్సార్, జగన్ పాదయాత్రల్లో ఎంతో జాగ్రత్త తీసుకున్నాం. కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాం. ప్రజల పట్ల అందరూ బాధ్యతగా ఉండాలి అని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.




# 'సర్వోన్నత' వ్యాఖ్యలు

సంక్లిష్ట సమస్యలెదురైనప్పుడు యాంత్రికంగా వ్యవహరించటంకాక మనసుపెట్టి ఆలోచించి నిర్ణయాలు తీసుకునే నైపుణ్యం కూడా ఉన్నప్పుడే ఏ వ్యవస్థయినా అందరిచేతహొప్రశంసలందుకుంటుంది. ఇతర వ్యవస్థల మాటెలావున్నా నిత్యం ప్రభుత్వాల నిర్ణయాల్లో, పౌరుల వ్యవహార శైలిలో తప్పొప్పులనెంచే పనిలో నిమగ్నమైవుండే న్యాయవ్యవస్థకు ఈ గుణం మరింత అవసరం. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీ నగరంలో రైల్వే శాఖ అధీనంలోనిదని చెబుతున్న 29 ఎకరాల భూమిలో ఆక్రమణదారులను వెంటనే తొలగించాలంటూ గత డిసెంబర్‌లో అక్కడి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తాజాగా సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలను ఈ కోణంలో చూడాలి.

సమస్య అన్నిచోట్లా ఉంటున్నదే. పేద, ధనిక తేడా లేకుండా అందరూ చేస్తున్నదే. పట్టణ, నగర ప్రాంతాల్లోని విలువైన భూములు అన్యాక్రాంతం కావడం దశాబ్దాలుగా కనబడుతున్నదే. పల్లెల్లో జరుగుబాటు నానాటికీ కష్టమై ఏదో ఒక పని దొరక్కపోతుందా అన్న ఆశతో నిత్యం వేలాదిమంది సమీపంలోని పట్టణా లకూ, నగరాలకూ లేదా సుదూరతీరాల్లోని నగరాలకూ వలసపోతుంటారు. ఇలా వెళ్తున్నవారు ఆయా ప్రాంతాల్లో తలదాచుకుందుకు అనివార్యంగా కొద్దిపాటి జాగా వెతుక్కోక తప్పదు. సరిగ్గా ఇక్కడే స్థానిక పెత్తందార్లు, మాఫియా ముఠాల వ్యక్తులు రంగప్రవేశం చేస్తారు.

తమను ఆశ్ర యించిన దిక్కూ మొక్కూలేని జనం నుంచి ఎంతో కొంత లాక్కొని వృథాగా పడుండే సర్కారీ భూముల్లో లేదా స్థానిక సంస్థల భూముల్లో గుడిసెలు వేసుకొనేందుకు 'అనుమతిస్తారు'. నగరాల్లోని ఏ మురికివాడల చరిత్ర చూసినా ఇంతే. సంపన్న వర్గాలది వేరే కథ. నగరంలో చాలా ముఖ్యమైన ప్రాంతంగా పేరుబడిన చోట ఉండే మురికివాడపైనో లేదా అంతవరకూ ఎవరి దృష్టీ పడని సర్కారీ భూమిపైనో కన్నేసి నకిలీ పత్రాలు సృష్టించి వాటి ఆధారంగా ఆక్రమణలకు పూనుకుంటారు. వాటిని చట్టబద్ధం చేసుకునేందుకు ప్రయత్నిస్తారు.

అందుకోసం రాజకీయ పార్టీల్లో చేరి కాలక్రమంలో బడా నేతలుగా ఎదుగుతారు. బాధాకరమైన విషయమేమంటే ఆక్రమణదారులందరినీ వ్యవస్థలు ఒకేలా చూడవు. సమ న్యాయం పాటించవు. ఇతర వ్యవస్థల మాట అటుంచి న్యాయ స్థానాలు సైతం ఇటీవల ఇలాంటి ధోరణినే ప్రదర్శిస్తుండటం ఆందోళనకరమైన పరిణామం. నిరు పేదలను వెళ్లగొట్టడంలో అత్యుత్సాహం చూపే వ్యవస్థలే ఆక్రమణదారులైన బడా నేతల విషయంలో ఎక్కడలేని ఉదారతనూ ఒలక బోస్తున్నాయి.

ఉత్తరాఖండ్ హైకోర్టు నిరుడు డిసెంబర్‌లో ఇచ్చిన తీర్పు పూర్వాపరాలు పరిశీలిస్తే న్యాయ స్థానాల తీరుతెన్నులెలా ఉ ంటున్నాయో అర్థమవుతుంది. వివాదంలో ఉన్న 29 ఎకరాల భూమి 2 కిలోమీటర్ల నిడివిన ఉంది. ఈ కాలనీకి గఫూర్ బస్తీ అని పేరు. అందులో 'ఆక్రమణదారుల' ఆవాసాలు మాత్రమే కాదు... నాలుగు ప్రభుత్వ పాఠశాలలు, మంచినీటి ట్యాంకులు, మసీదులు, ఆలయాలు, దుకాణాలు ఉన్నాయి. ఈ బస్తీలోని 4,500కుపైగా ఆవాసాల్లో మొత్తంగా 50,000 మంది వరకూ నివసిస్తున్నారు.

వీరందరినీ 'తక్షణం' ఖాళీ చేయించాలనీ, ఇందుకోసం పారా మిలిటరీ దళాలను కూడా వినియోగించవచ్చనీ హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఈ స్థలానికి సమీపంలోని నదిలో అక్రమంగా ఇసుక తవ్వుకుపోతున్నారని 2013లో దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) పరిధిని హైకోర్టు తనకు తానుగా విస్తృతపరిచి, ఈ ఆక్రమణల సంగతి కూడా తేలుస్తామని ప్రకటించింది. ఆక్రమణలను క్రమబద్ధీకరించి తీరాలని ఎవరూ డిమాండ్ చేయరు. నిజానికి ఇదే ఉ త్తరాఖండ్‌లో పర్యావరణానికి ముప్పు కలిగించేలా బడా పారిశ్రామికవేత్తలు అడవు లకూ, నదులకూ ప్రమాదం తెచ్చిపెడుతున్నారు.

వన్యప్రాణి సంరక్షణ కేంద్రాలకు సమీపంలో కాంక్రీట్ నిర్మాణాలు, విశాలమైన రహదారులు వెలుస్తున్నాయి. ఆఖరికి ఉత్తరాఖండ్ సర్కారు అక్కడున్న ఏకైక శివాలిక్ ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని సైతం 2020లో డీనోటిఫై చేసింది. డెహ్రాడూన్, హరిద్వార్, హల్ద్వానీ, తనక్‌పూర్, రాంనగర్ డివిజన్లను ఒరుసుకుని ఉన్న ఈ కేంద్రాన్ని డీనోటిఫై చేసిన తీరును కేంద్ర పర్యావరణ శాఖ కూడా తప్పుబట్టింది. ఇక చట్టవిరుద్ధంగా భారీ యంత్రాల సాయంతో సాగే ఇసుక తవ్వకాలవల్ల వంతెనలు కూలిన సందర్భాలు కూడా లేకపోలేదు.

2013లో అలా వంతెన కూలిన ఉదంతం తర్వాతే ఈ పిల్ దాఖలైంది. హిమానీ నదాలు పారే రాష్ట్రంలో ఇతరేతర పర్యావరణ ఉల్లంఘనలను పట్టించుకోని వ్యవస్థలు నిరుపేదల కాలనీపై విరుచుకు పడాలనుకోవటం ఎలాంటి న్యాయం? గఫూర్ కాలనీవాసుల్లో అత్యధికులు ముస్లింలు గనుకే వారిని వెళ్లగొట్టాలని బీజేపీ సర్కారు కుట్రలు పన్నుతున్నదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి సమయంలో హైకోర్టు ధర్మాసనం కాస్తయినా సున్నితంగా ఆలోచించొద్దా?

హల్ద్వానీలో తలెత్తిన వివాదం 1907 నాటి ప్రభుత్వ రికార్డుల చుట్టూ తిరుగుతోంది. తమ పూర్వీకులు అయిదు దశాబ్దాల క్రితం ప్రభుత్వ వేలంలో సొంతం చేసుకున్నారని కొందరు దాఖలాలు చూపారు. మరికొందరు వేరేవారినుంచి కొన్నట్టు పత్రాలు దాఖలాలు చేశారు. ఇవన్నీ నిజం కాదని న్యాయస్థానాలు భావించినా ఖాళీ చేయించేముందు వారికి ప్రత్యామ్నాయం చూపాలన్న కనీస స్పృహ ఉండాలి. ఆ ప్రత్యామ్నాయం ఆచరణాత్మకంగా ఉండాలి. అన్నీ వదిలి వ్యవస్థలు బుల్‌డోజర్ న్యాయానికే మొగ్గితే పౌరులు ఎవరికి మొరపెట్టుకోవాలి? ఈ పరిస్థితుల్లో సర్వోన్నత న్యాయస్థానం చేసిన సూచనలు విలువైనవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ పట్టించుకోవాల్సినవి.

# రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడిగా సర్పంచ్ షేక్ అల్లాబక్షు






**(వి న్యూస్ పిడుగురాళ్ల:** రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన యువ సర్పంచ్ షేక్ అల్లాబక్షు (పల్నాడు జిల్లా మాచవరం మండలం తురకపాలెం గ్రామ సర్పంచ్) హొవిజయవాడ రాఘవయ్య పార్కు ఎం బి విజ్ఞాన్ కేంద్రంలో గురువారం జరిగిన రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ఎన్నిక జరిగింది. అధ్యక్షులుగా చిలకలపూడి పాపారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా షేక్ అల్లా బక్షు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర సర్పంచ్లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఈ బాధ్యతను అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన సర్పంచ్ అందరికీ అండగా ఉంటానని తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి డివిజన్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అంచలంచెలగా ఎదిగిన అల్లా బక్ష నేడు రాష్ట్ర స్థాయి కమిటీ లో స్థానం పొందిన అల్లా బక్షను ఉమ్మడి జిల్లాల సర్పంచ్లతో పాటు మాచవరం మండలహొహొహొసర్పంచ్ లు పలువురు తురకపాలెం గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అల్లా బక్ష విలేకరులతో మాట్లాడుతూ నాకు ఈ పదవిని అప్పగించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా సర్పంచులు కమిటీతోపాటు నరసరావుపేట ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ,గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తో పాటు మండల ప్రజా ప్రతినిధులకు కూడా షేక్ అల్లాబక్ష కృతజ్ఞతలు సర్పంచ్ ల సమస్యలకు తన వంతు కృషి అందిస్తామని తెలియజేశారు.

# నవ కాంతి శాస్త్రేటీ ద్వారా పేదలకు వివరణ.



**(వి న్యూస్ మచిలీపట్నం):** శనివారం చిన్నాపురం వద్దగల సింహాచలం లో గల వృద్ధాశ్రమంలో పేద వృద్ధులకు మంచినీటి బాటిల్స్, పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నవ కాంతి సొసైటీ ద్వారా బహూకరించబడినవి. ఈ కార్యక్రమములో సొసైటీ జనరల్ సెక్రటరీ పల్లికొండ. మణిలాల్ సెంటర్ ఇన్ చార్జి బుస్సా.హొ రవికుమార్, మెరిట్ బాబు, టీచర్ ప్రియాంక మున్నగు వారు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి, అక్కడ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**- గ్రూప్-1 పరీక్షలకు పటిష్ట భద్రతా చర్యలు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు**

**- పకడ్బందీగా పరీక్షల నిర్వహణ ఉండాలి. కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**



**(వి న్యూస్ మచిలీపట్నం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షల కొరకు పరీక్షా కేంద్రాల వద్ద పూర్తిస్థాయి భద్రత ఏర్పాట్లను తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా శనివారం జిల్లా ఎస్పీ పి. జాషువా స్థానిక మచిలీపట్నం నందుగల పద్మావతి హిందూ మహిళ కళాశాల నందుగల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఆదివారంహొజరగబోవు పరీక్షకు జిల్లావ్యాప్తంగా 19 పరీక్షా కేంద్రాలలో , 7627 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో పరీక్షార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అలాగే పరీక్షా కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలు గూర్చి పోలీస్, కళాశాల యాజమాన్యం, రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు.అభ్యర్థులు నిర్ణీత సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు, ఎగ్జామ్ ఇన్విజిలేటర్లు సెల్ఫోన్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి తీసుకు వెళ్లకుండా తనిఖీ చేయాలి. పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు నిషిద్ధ ప్రదేశంగా భావించి 144 సెక్షన్ అమలు చేయాలి. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ఫోన్ షాపులు మరియు ఎలక్ట్రానిక్స్ సంబంధమైన షాపుల ను ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మూయించాలి. సుదూర ప్రాంతాల నుండి పరీక్షా కేంద్రాలకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి ఆటంకం వాటిల్లకుండా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలి.హొపరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వారి యొక్క సెల్ ఫోన్స్ ఇతర వస్తువులను భద్రపరుచుకునేందుకు క్లాక్ రూమ్ను ఏర్పాటు చేయాలి. పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ప్రాంతాలలోహొ, మరుగుదొడ్ల వద్ద కూడా సిబ్బందిని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరిపై క్షుణ్ణమైన నిఘా ఉండాలి. గ్రూప్-1 రాత పరీక్షల బందోబస్తును పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తూ, పటిష్ట భద్రత చర్యలు నడుమ పరీక్ష పూర్తయ్యేలా చూడాలని, అలాగే నిర్ణీత సమయంలో పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని, అభ్యర్థుల వెంట విలువైన వస్తువులు తీసుకురావద్దని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద నిర్దేశించిన పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తారని, మహిళా అభ్యర్థుల కోసం ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని విధులకు కేటాయించడం జరిగింది అని ఎస్పీ తెలిపారు.

# దాతల ఔదార్యం వెలకట్టలేనిది

**(వి న్యూస్, పెడన):** శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల పెడన లో అధ్యాపకుల ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న 100 మంది విద్యార్థులకు 100 రోజుల ఉచిత మధ్యాహ్న భోజనాల సదుపాయం(పరీక్షల వరకు) నేడు నలభై ఏడవ (47)రోజు మాజీ మున్సిపల్ ఛైర్మన్ భండారు ఆనంద ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించి , విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఎన్నోరకాలుగా సదుపాయాలు పొందినా చదువు పట్ల ఆసక్తి కలిగి బాగా చదివిన నాడే దాతల దాతృత్వానికి విలువ ఉంటుందని ఖచ్చితంగా చెప్పగలనని పేర్కొన్నారు. ఎవరూ దొంగిలించలేనిది చదువు ఒక్కటేనని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల కోసం అధ్యాపకులు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన




ప్రిన్సిపాల్ పి బి సాల్మన్ రాజు మాట్లాడుతూ గ్రామ పెద్దల అందిస్తున్న సహాయ సహకారాలను విద్యార్థులు మరచిపోరాదని ,వారి యొక్క కోరిక ఆకాంక్ష విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవాలని ,కాబట్టి ప్రతి ఒక్కరూ బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల లైబ్రరీసైన్స్ అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ అన్నం అరగడియలో అరిగిపోయినా దాతలు అది అందించే వారి ఆలోచన విధానాన్ని గుర్తించాలని విద్యార్థులను కోరారు. దాతల ఔదార్యం మనం వెలకట్టలేమని ఈకార్యక్రమానికి ఇతోధికంగా సహాయ సహకారాలు అందించిన ,అందిస్తున్న వారందరికీ కళాశాల తరపున సేవాభివందనాలు తెలియజేశారు. సీనియర్ అధ్యాపకులు నిరంజన్ మాట్లాడుతూ విద్యార్థులు ఉచిత మధ్యాహ్న భోజనాల కార్యక్రమంలో పాల్గొన్న మీరంతా అదృష్టవంతులని ఈ కార్యక్రమాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని కోరకను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పేరిశెట్టి నాగరవి ,వరుదు నిరంజన్ రావు, సైదా ,రూపనాగశ్రీ ,శ్రీను బాబు ,రవికుమార్ ,గిరి ,విజయ్ ,రాజ్యలక్ష్మి ,ఉదయభాస్కర్ ,ఆనంద్ , రాజ్యలక్ష్మి ,కనకదుర్గ ,కృష్ణ వేణి , విద్యార్థులు పాల్గొన్నారు.

# జాతీయ బ్యాట్మెంటన్ క్రీడకు ఎంపికైన కలిదిండి విద్యార్థి




**(వి న్యూస్ కలిదిండి):** కలిదిండి గ్రామానికి చెందిన, మీగడ వేణుగోపాల్ తనయుడు మీగడ దామోదర్ చందు, ఈనెల 3 తారీఖు నుండి 5వ తారీఖు వరకు విశాఖపట్నం లో జరిగినటువంటి ,ఆంధ్రప్రదేశ్ 66వ పాఠశాల క్రీడల ఫెడరేషన్ నందు పాల్గొని ,ప్రతిభ కనబరిచి తదుపరి జాతీయ స్థాయి కి అర్హత సాధించినందుకు కైకలూరు నియోజకవర్గ శ్రీ కృష్ణ యాదవ సంక్షేమ సంఘం తరపున అధ్యక్షుడు చేబోయిన వీర్రాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్రల నరసిహరజుహొ,హొకోశాధికారి గురజాల రవి, కన్వీనర్ బురుబోయిన మోహన్ రావు, చవల రజినీకాంత్, సి ఏ బి వి రావు, వై బి ఎం సాంబశివరావు, నాగనబోయిన విజయ్ కుమార్, మీగడ కృష్ణారావు, భట్రాజు శివాజీ, నున్న రాంబాబు, బూరుబోయిన శ్రీనివాస రావు (బి ఎస్ ఆర్) ,పెద్దలు ,పలువురు పుష్పగుచ్ఛం అందజేసి అభినందించడం జరిగింది.

చేబోయిన వీర్రాజు (శ్రీ కృష్ణా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షులు) 5000/– నగదు ప్రోత్సాహం గా ఇచ్చారు, బూరుబోయినా శ్రీనివాసరావు (బి ఎస్ ఆర్) తన ఆట ప్రతిభను గుర్తించి బట్మింటాన్ బట్ బహుమతిగా అందజేయడం జరిగింది. యాదవ సంఘం తరపున పెద్దలు అందరూ చందు ని సన్మానించారు.

# తిరుమలలో అద్దెగదుల రేట్ల పెంపు నిర్ణయం దారుణం- పి.వి. ఫణి కుమార్



**(వి న్యూస్ – మచిలీపట్నం ):** తిరుమలలో అద్దెగదుల రేట్ల పెంపు నిర్ణయం దారుణం అని రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, పి.వి. ఫణి కుమార్ విమర్శించారు.హొభగవంతుడికి భక్తులను దూరం చేయడానికే ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు.హొహొటీటీడీ అనాలోచిత చర్యలతో భక్తుల్లో పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.హొమొన్న లడ్డు రేట్లు, నిన్న బస్, టోల్ చార్జీలు ఇలా పెంచుకుంటూహొపోతున్నారన్నారు. నేడు అద్దె గదుల రేట్ల పెంపు అందులో భాగమే అని, రూ.50 నుంచి రూ.200 ఉండే రేట్లనుహొరూ.750 నుంచి రూ.2,300కి పెంచడం దురుద్దేశమన్నారు.హొభగవంతుడికి భక్తులను దూరం చేసే చర్యలను రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన తీవ్రంగా ఖండిస్తోందనిహొపేర్కొన్నారు.

# మాట తప్పిన రష్యా.. ఉక్రెయిన్‌పై కొనసాగిన క్షిపణి దాడులు

**కీవ్ :** సంప్రదాయ క్రైస్తవులు పాటించే క్రిస్మస్ (ఈ నెల 6, 7 తేదీల్లో) నేపథ్యంలో ఉక్రెయిన్‌లో 36 గంటల పాటు కాల్పుల విరమణను పాటిస్తామంటూ ఏకపక్షంగా తాను చేసిన వాగ్దానాన్ని రష్యా ఉల్లంఘించింది. ఆ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే తూర్పు ఉక్రెయిన్ నగరం ఖేర్సన్‌పై క్షిపణి దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో కొన్ని నివాస భవనాలు ధ్వంసమయ్యాయి. బాధితులను కాపాడేందుకు సహాయబృందాలు రంగంలోకి దిగాయి.

**మా సైనికులు ముందుకు సాగకూడదనే: జెలెన్‌స్కీ**

ఇదిలా ఉండగా రష్యా ఉద్దేశాలపై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇంతకుముందే అనుమానాలు వ్యక్తం చేశారు. యుద్ధానికి తాత్కాలిక విరామం ఇవ్వడం ద్వారా రెట్టించిన ఉత్సాహంతో పోరును కొనసాగించాలన్నది రష్యా పాచిక అని ఆరోపించారు. డాన్‌బాస్‌లో ముందుకుసాగుతున్న ఉక్రెయిన్ సైనికులను నిలువరించాలన్నది వారి ఆలోచన అని ఆయన పేర్కొన్నారు.

**పుతిన్ ఊపిరి పీల్చుకోవడానికే: బైడెన్**

కాల్పుల విరమణ ప్రకటనపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ స్పందిస్తూ.."పుతిన్ ఊపిరి పీల్చుకునేందుకే ఈ విరామం ప్రకటించారని నేను భావిస్తున్నాను" అని అన్నారు.

# ఎస్సీ నిధులు మీరు హంగు ఆర్బాటంగా చెప్పుకునే మి నవరత్నాలకు మళ్లించడానికి కొంచెమైనా సిగ్గుండాలి: మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



**(వి న్యూస్ నందిగామ):** నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శనివారం ఉదయం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ నిధులను వారు గొప్పగా చెప్పుకునే నవరత్నాలకు తరలించడాన్ని గౌరవ హై కోర్ట్ వారు నిలదీసి రాష్ట్ర ప్రభుత్వాన్ని మొట్టికాయలు వెయ్యడాన్ని సమర్థిస్తూ ఒక ప్రకటనలో మాట్లాడుతూ వైసీపీ పార్టీ దళితులపై కపట ప్రేమలు కురిపించి ఎస్సీ లను కేవలం ఓటు బ్యాంకుకు మాత్రమే పరిమితం చేసారని ఆమె అన్నారు. కార్పొరేషన్ కు కేటాయించిన నిధులను ఇతర అవసరాలకు మళ్లించడానికి వీల్లేదని 2003లోనే గౌరవ హైకోర్టు వారు ఇచ్చిన తీర్పును సైతం రాష్ట్ర ప్రభుత్వం కనీస గౌరవ మర్యాదలు లేకుండా బేఖాతరు చేయడం ఏమిటి?

నామమాత్రమైన కార్పొరేషన్ చైర్మన్ల నియామకం చేసి వారు పని చేయడానికి వీలులేకుండా ఎటువంటి నిధులు లేని కార్పొరేషన్ పదవులను ఇచ్చి సీటుకే పరిమితం చేసి కీలుబొమ్మలను చేసి బడుగు,బలహీన,దళిత వర్గాలను అధికార వైసీపీ పార్టీ కీలు బొమ్మలను చేసి ఆడుకుంటుంది. 7000 కోట్ల రూపాయలను వారి నవరత్నాల పేరిట పప్పు బెల్లాల పంచి వాటిని పన్నుల రూపంలో తిరిగి వసూలు చేస్తూ సామాన్య మానవుడి నడ్డి విరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం. ఎస్సీ కార్పొరేషన్ ఉద్దేశం నెరవేరనప్పుడు దాన్ని మూసేయడం మంచిదన్న హైకోర్టు ధాబుగా బడుగు,బలహీన,దళిత వర్గాల ప్రభుత్వామని గొప్పలు చెప్పుకునే వైసిపి పార్టీ దళితులకు చేసింది ఏమీ లేదు. బడుగు బలహీన దళిత వర్గాలకు పచ్చడి మెతుకులు విసిరి. వారు మాత్రం బహుళ అంతస్తుల భవనాలలో ప్యాలస్ లలో పంచపక్ష పరమాన్నాలు భుజిస్తున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో బడుగు,బలహీన, దళిత వర్గాల వారికి సబ్సిడీలతో ఎన్నో వేల కోట్ల రూపాయల రుణాలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీది ఎన్ ఎస్ ఎఫ్ డి సి పథకం కింద ఎంతోమంది దళితులకు ఇన్నోవా కార్లు, ఎతియోస్ వాహనాలు, ఆటోలు ఇలా అనేక రకాల పథకాలను వాళ్ళకి అందజేయడం జరిగింది.

దళితులు సైతం విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలని ఎంతోమంది దళిత యువతీ,యువకులను విదేశీ విద్యా దీవెన కింద విదేశాలకు పంపించడం జరిగినది. అలానే భారతదేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పబడే ఖరీదైన సివిల్స్ సర్వీసెస్ కు దళిత విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచిత శిక్షణలు ఇప్పించడం జరిగింది. దళితులకు సైతం సాగు చేసుకోవడానికి ప్రభుత్వం ద్వారా భూములను కొనుగోలు చేసి దళితులకే వ్యవసాయ భూములను అప్పజెప్పిన ఘనత కేవలం తెలుగుదేశం పార్టీకి మాత్రమే దక్కుతుంది. తెలుగుదేశం పార్టీ దళితుల,బడుగు,బలహీన వర్గాల పక్షాన నిలబడి ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు చేస్తే అధికారంలోకి రావడానికి జగన్ రెడ్డి విలక్షణ నటన పోషించి బడుగు, బలహీన,దళిత వర్గాల పార్టీ వైసీపీ పార్టీ అని దొంగ మాటలు చెప్పి రాష్ట్ర ప్రజానీకాన్ని తన కల్లబొల్లి మాటలతో మోసం చేశాడు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్క సబ్సిడీ లోను ఇచ్చిన పాపాన పోలేదు.పైగా రాష్ట్రమంతటా దళితులపై దాడులు. మాస్క్ అడిగిన పాపానికి దళిత డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడిగా చిత్రీకరించి ఆయన మరణానికి కారణమైన ప్రభుత్వం ఈ వైసీపీ ప్రభుత్వం. దళితులపై అక్రమ దాడులు, అన్యాయాన్ని ప్రశ్నించినందుకు, దళితులకు శిరోముండనాలు చేసిన ఘనత వైసీపీ పార్టీకే దక్కుతుంది. సదరు దళితులపైనే సెక్షన్ త్రీ కేసులు పెట్టించిన తుగ్లక్ ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే ఆ ఘనత జగన్ రెడ్డికే దక్కుతుంది. కొంచమైనా సిగ్గుండాలి. బడుగు,బలహీన,దళిత వర్గాల ప్రభుత్వమాని చెప్పుకొని తిరిగే మీరు ప్రజాక్షేత్రంలోకి ఒకసారి రండి ప్రజలే చెబుతారు మీకు తగిన బుద్ధి. త్వరలోనే వైసీపీ పార్టీని రాష్ట్ర ప్రజానీకం భూస్థాపితం చేయనున్నారని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

# రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కైకలూరు ఎమ్మెల్యే అభ్యర్థిత్వంపై సర్వత్రా చర్చ ప్రధాన పార్టీల చూపు బీసీ మహిళ వైపు




**(వి న్యూస్, కైకలూరు) :** రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు జరిగినా కైకలూరు నియోజకవర్గ అసెంబ్లీ స్థానం ప్రత్యేకంగా నిలుస్తుంది. కైకలూరు నియోజవర్గం ప్రజలు రాజకీయ విజ్ఞానంతో ముందుకు పోతారనే విషయాన్ని తెలపడానికి అనేక సార్వత్రిక ఎన్నికలు ఉదాహరణగా చెప్పవచ్చు. మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకులను రెండు నుంచి మూడుసార్లు శాసనసభకు పంపించిన ఘనత స్థానిక నియోజకవర్గ ప్రజలకు దక్కుతుంది. నియోజకవర్గంలో దళితులు, బీసీలు అధిక సంఖ్యలో ఉండటంతో వారి యొక్క సానుభూతి ఎవరిపై ఉంటే వారే విజయం చెందుతారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన పార్టీలన్నీ దళిత, బిసి అభ్యర్థిత్వంపై వెతుకులాట మొదలుపెట్టినట్లు విశ్వసనీయ సమాచారంగా తెలియ వచ్చింది. దీనిలో భాగంగానే రానున్న 2024 సార్లు ఎన్నికల్లో బీసీ మహిళ వైపు ప్రధాన పార్టీల చూపు పడినట్లు నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికే అధికార పార్టీ, స్థానిక నాయకురాలు రాష్ట్ర నేతగా పేరుపొందిన తిరువీధుల శారద పేరును పరిశీలిస్తున్నట్లు ఊహాగానాలు చక్కర్లు కొడుతున్నాయి. ఇక ప్రధాన ప్రతిపక్షం తెలుగుదేశం పార్టీ స్థానిక బీసీ మహిళ నేతగా పేరుపొందిన, బొమ్మన బోయిన విజయలక్ష్మి పేరును పరిశీలిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదే బాటలో మరొక ప్రతిపక్ష పార్టీ జనసేన కూడా బీసీ మహిళ వైపే మొగ్గు చూపుతున్నట్లు దీనిపై పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ఊహగానాలకు చెక్ పెట్టేలా ఏ పార్టీ ఎవర్ని అభ్యర్థిగా నిర్ణయిస్తుందో అనేది తేలడానికి మరి కొంత సమయం వేచి చూడాల్సిందే.......

# పండగ సీజన్ లో రోడ్డు విస్తరణ పనుల వల్ల వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

## - నెలలు గడుస్తున్నా అభివృద్ధి చేయటం లేదు
## - బీజేపీ పట్టణ అధ్యక్షుడు కట్టమూరిఉమామహేశ్వర రావు



**(వి న్యూస్ పిడుగురాళ్ల):** పిడుగురాళ్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ పిడుగురాళ్ల పట్టణ అధ్యక్షులు కట్టమూరి ఉ మామహేశ్వరరావు (ఈశ) మీడియాతో మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పేరుతో ఒక క్రమబద్ధం లేకుండా ఇష్టం వచ్చిన రీతిలో రోడ్డు వైండింగ్ కదిలించి నెలలు గడుస్తున్న అభివృద్ధి చేయడంలేదు,కదిలించడం ఆపేయడం వల్ల పట్టణంలో తీవ్ర ట్రాపిక్ సమస్య ఏర్పడుతుందని, దీనివల్ల పండుగ సీజన్లో వ్యాపారస్తులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, వృద్ధులు మహిళల బాధలు వర్ణనాతీతం, కొంతమంది వృద్ధులు షాపులలో నిత్యవసర వస్తువులు కొనుగోలుకు వచ్చి షాపుకు మెట్లు లేకపోవడం వల్ల, ఉన్న మెట్లు పగలగొట్టడం వల్ల ఎత్తైన మట్టి గడ్డలు ఎక్కలేక జారిపడి చలికాలంలో గాయాలపాలై బాధ అనుభవిస్తున్నారు. మరోవైపు వ్యాపార సంస్థల ముందు ఉన్న మెట్లు పగలగొట్టడం వల్ల చాలామంది కొనుగోలుదారులు మెట్లు లేకపోవడం వల్ల, ఎత్తైన మట్టి గడ్డలు ఎక్కలేక షాపులకు రాకుండా పోతున్నారని, దీనివల్ల వ్యాపారాలు లేక, తీవ్ర నష్టాలు పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పండుగ సీజన్లో వ్యాపారాలు కళకళలాడాల్సిన సమయంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వల్ల షాపుల ముందు గుంతల గుంతలుగా ఉండటం వల్ల కొనుగోలుదారులు రాక,షాపులకుఅద్దెలు చెల్లించలేక దిక్కుతోచని అగమ్య గోచర స్థితిలో వ్యాపారస్తులు ఉన్నారు, పాలకులు మాటలు చెబుతున్నారే కానీ చేతలతో చూపించడం లేదని విమర్శించారు. పిడుగురాళ్ల బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తే, రోడ్డు విస్తరించాల్సిన అవసరం లేదు, ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుంది, కానీ బైపాస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయకుండా, రోడ్డు విస్తరణ పేరుతో చిన్నచిన్న వ్యాపారస్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని,రోడ్డు విస్తరణ ఎందుకు మొదలు పెట్టారో తెలియదు,కదిలించి ఎందుకు ఆపుతున్నారో ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో పట్టణంలో భారతీయ జనతా పార్టీ శ్రేణులు, ప్రతిపక్ష పార్టీలందరూ కలిసి ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి : మహేంద్ర రెడ్డి



**(వి న్యూస్ సూళ్లూరుపేట):** క్రీడల వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె. మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రహో, పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేట లోని ఎస్.వి.వి. ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నందు సూళ్లూరుపేట బ్లాక్ లెవెల్ వాలీబాల్, ఖోఖో, పరుగు పందెం (100 మీ), షాట్ పుట్, లాంగ్ జంప్ క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ ఒక్క ఆటల వల్ల శరీరకంగాను, మానసికంగా ను ఉపయోగం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఆరోగ్యం తోపాటు ఆయుష్షని కూడా పెంచుతుంది. ప్రతిరోజు వ్యాయామం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎల్.బి.శంకర శర్మ, ఫిజికల్ డైరెక్టర్ ఎమ్.అమ్మాజి, భాస్కర్, వలీ అహ్మద్, ఉషారాణి , క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి ఘనంగా నిర్వహించాలి - బొల్లా వెంకన్న



**(వి న్యూస్ మచిలీపట్నం):** శక పురుషుడు ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 18వ తేదీ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి ని వాడ, వాడ లో ఘనంగా నిర్వహించాలి అని మచిలీపట్నం ఈడేపల్లి లో ఎన్టీఆర్ అభిమానుల సమావేశానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న అఖిల భారత ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమైక్య ప్రధాన కార్యదర్శి బొల్లా వెంకన్న పిలుపు నిచ్చారు ఎన్టీఆర్ కు భారతరత్న ప్రకటించాలి అని, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ అభిమానులు, కేంద్ర ప్రభుత్వం పై ఓ త్తి డి తేవాలి అని, ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల ముగింపు మే 28 అన్న ఎన్టీఆర్ జన్మదిన కానుక గా భారతరత్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన, తెలుగు ప్రజల చిరకాల వాంఛ ను నెరవేర్చాలి అని బొల్లా వెంకన్న కోరారు. ఈ సమావేశం లో కృష్ణ జిల్లా ప్రధాన కార్యదర్శి సాతులూరు నాంచారయ్య, మాకర్ల సత్యనారాయణ, అంగర తులసి దాస్, యడ్ల జానకి రామయ్య, పూలవర్తి శ్రీనివాసరావు, బసవయ్య, విన్నకోట వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధమాంధ్ర పాలకుడు శాలివాహన చక్రవర్తి విగ్రహావిష్కరణ



**(వి న్యూస్ పిడుగురాళ్ల ):** పిడుగురాళ్ల పట్టణంలోని గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణ శ్రీ వెంకటేశ్వర సాయి శాలివాహన కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా గల ప్రధాన రహదారిపై 08 జనవరి 2023 న ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రథమాంధ్ర పాలకుడు శాలివాహన శఖ పురుషుడు శాలివాహన చక్రవర్తి విగ్రహం ఆవిష్కరణకు గురజాల శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి చేతుల మీదుగా జరుగును కావున గురజాల నియోజకవర్గం కుమ్మర శాలివాహన సోదర సోదరీమణులు, శాలివాహన సంగీయులు అందరూ తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.విగ్రహ కమిటీ అధ్యక్షులు మద్దిగుంట్ల సైదులు,ప్రధాన కార్యదర్శి ప్రొద్దుటూరి గురు ప్రసాద్,కోశాధికారి చీరాల వెంకటేశ్వర్లు,పట్టణ కమిటీ అధ్యక్షులు నడికుడి వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి రాజవరపు రాఘవేంద్రరావు, కోశాధికారి శాత్రానువల్లి శ్రీనివాసరరావు, ఇరు కమిటీ సభ్యులు పెద్దలు ఒక ప్రకటనలో తెలిపారు.


V స్మార్ట్ యాడ్స్

**Insurance**
యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అన్ని రకాల వాహనాలకు ఇన్సూరెన్స్ చేయించబడును. ఇన్సూరెన్స్ చేయించుకోదలచిన వారు సంప్రదించండి: టి.సి.ఎన్ శ్రీనివాస్. 9246761404 08672-221097

**మస్కిటో డోర్స్&విండోస్**
చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్... అల్యూమినియమ్ మస్కిటో డోర్స్&విండోస్ తయారు చేయబడును. మరియు రిపేర్ చేయబడును. సంప్రదించండి: చక్రిస్ మస్కిటోడోర్స్&విండోస్ గొడుగుపేట-మచిలీపట్నం సెల్:9182197822 9121605277

వి స్మార్ట్ యాడ్స్ కేవలం రూ.100/-లకే స్మార్ట్ యాడ్..
సంప్రదించండి 9848667347




శ్రీ శివరామకృష్ణ జ్యోతిష్యాలయము
శంకర మఠం ప్రక్కన, గొడుగుపేట, మచిలీపట్నం.
జాతక పరిశీలన చేసి వివాహ, ఉద్యోగ, వ్యాపార, సంతాన తదితర విషయాల్లో దోషాలకు పరిహారాలు సూచింపబడును.
వివాహ పొంతన పరిశీలింపబడును. సుముహూర్త నిర్ణయం చేయబడును.
సంప్రదించండి : 96407 54054-91828 17435

**తక్కువధరకే ప్రకటనలు**
ఇల్లు/స్థలం అమ్మలన్నా, కొనాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా, ఉద్యోగం కావాలన్నా, ఉద్యోగులు కావాలన్నా తక్కువ ధరతో విన్యూస్‌లో ప్రకటన ఇచ్చి నిశ్చింతంగా ఉండండి. మరిన్ని వివరాలకు సంప్ర: 9848667347

**అమ్మబడును**
మచిలీపట్నం శివారు రాడార్ కేంద్రం దగ్గర కళ్యాణీటౌన్‌షిప్‌లో 300గజాల ఫ్లాట్ అమ్మబడును. కావల్సిన వారు సంప్రదించండి: సెల్: 7032931205 సంప్రదించు వేళలు: ఉదయం11 - 2పిఎం

మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజలకు సదవకాశం
వాటర్ సర్వీసింగ్ & ఇంజన్ ఆయిల్ (జనరల్ సర్వీస్‌తో)
కేవలం రూ. 449/-లకే బైక్ జాబ్ కార్డు ఇవ్వబడుతుంది.
ప్రతి ఒక్కరు ఈ అవకాశమును వినియోగించుకోవలసినదిగా మనవి.
నందిని ఆటోమొబైల్
అన్నిరకముల టూవీలర్ స్పేర్ పార్ట్స్ & ఇంజన్ ఆయిల్స్ మరియు టైర్లు లభించును.
సెల్ : 7396 7396 79
నవరంగ్ ఆటో కన్సల్టెన్సీ
లక్ష్మీటాకీస్ సెంటర్, డి-మార్టు రోడ్, మచిలీపట్నం - 521 002.
సెల్ : 9848520822

**వంట మనిషి కావలెను**
మచిలీపట్నం జల్దువారితోట డీమార్టు వెనుక నలుగురు గల కుటుంబంనకు వంట మనిషి కావలెను. (నాన్‌వెజ్) సంప్రదించండి: (ఉదయం10 నుంచి2గంటల) సెల్:7032931205

# అప్రజాస్వామికమైన జీవో నెం.1 ని వెంటనే రద్దు చేయాలి...



**(వి న్యూస్, మచిలీపట్నం):** చీకటి చట్టం జీవో నెంబర్ 1 ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే ఉద్యమం ఉధృతం... ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రావి వెంకట్రావు చీకటి చట్టం జీవో నెంబర్ 1 ఉపసంహరించాలని కోరుతూ ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రావి వెంకట్రావు ఆధ్వర్యంలో శనివారం అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1ని జారీ చేసింది. నిరంకుశ నిర్ణయాలతో పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి. జీవో నెం.1 చీకటి జీవోగా చరిత్రలో నిలిచిపోతుంది. గతంలో ప్రభుత్వ వైఫల్యాలను పత్రికలు, మీడియా బయటపెడుతున్నాయనే కక్షతో జీవో నెం.2430 తెచ్చారు. ఇప్పుడు ఏకంగా ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు నోరెత్తకుండా చేయాలనే ఉద్దేశ్యంతో జీవో నెం.1 తెచ్చారు. ప్రజలు, పత్రికలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీయకూడదు, తప్పుల్ని ఎత్తి చూపకూడదు అనడం ప్రజాస్వామ్యాన్ని హరించడమే. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడం దుర్మార్గం. ఉద్యమం అనే మాట ఎంతో పవిత్రమైనది. ప్రభుత్వ అన్యాయాలను, అవినీతిని, ప్రజా సమస్యలను ఎండగడుతూ ప్రజాస్వామ్యం ప్రజలకు కల్పించే హక్కుల సాధనకు ఆయుధంగా ఉన్న ఉద్యమాలను అణగదొక్కేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రతిపక్షాలు అసలు సభలే పెట్టకూడదు, సమావేశాలు నిర్వహించకూడదు అనేలా రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం దుర్మార్గం. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛను కూడా హరించే విధంగా జగన్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతోంది. రాష్ట్రంలో ప్రతిపక్షాల సభలు, సమావేశాలు, రోడ్ షోలకు ప్రజల నుంచి అశేషమైన ప్రజాదరణ వస్తుండడంతో చూసి ఓర్చుకోలేకే జీవో నెం.1తో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలకు నిరసన తెలియజేసే హక్కు లేదా? వైయస్ జగన్మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్న విషయం ఈ ఉత్తర్వుల ద్వారా మరోసారి స్పష్టమైంది. ప్రతిపక్ష పార్టీలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అవసరమైన భద్రత కల్పించకుండా ప్రజల ప్రాణాలు బలిగొంటున్నది జగన్ మోహన్ రెడ్డి కాదా? ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి నిర్వహించిన సభలు, సమావేశాలకు, పాదయాత్రకు అనుమతి ఇవ్వకుంటే జగన్‌రెడ్డి ఇంట్లో నుంచి కాలు బయటపెట్టేవాడా? జగన్‌రెడ్డి పాదయాత్ర నుంచి రోడ్‌షోల వరకు ప్రతి కార్యక్రమానికి గత ప్రభుత్వం అవసరమైన భద్రతా చర్యలు కల్పించడం జరిగింది. ఇప్పుడు కనీస భద్రత కల్పించకుండా వేధింపులకు గురిచేస్తున్నారు. ప్రభుత్వ వేధింపులకు, ఆంక్షలకు భయపడేది లేదు. ప్రజా సమస్యలపై అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల పోరాటం కొనసాగుతుంది. ప్రజలకు అండగా నిలుస్తామని అన్నారు. చీకటి జీవో నెంబర్ 1 ని తక్షణమే ప్రభుత్వం ఉపసంహరించకపోతే అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మాజీ ఎంపీ, కొనకళ్ళ నారాయణరావు, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, పుప్పాల ప్రసాద్, జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇన్చార్జి, బండి రామకృష్ణ, కొడాలి శర్మ, లింగం ఫిలిప్, న్యాయవాద గుమస్తాల సంఘం నాయకుడు, పి వి ఫణి కుమార్, తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, గోపు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అబ్దుల్ మతీన్, న్యాయవాదులు, వేము కోటేశ్వరరావు, వేణు, నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి, వై నరసింహారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు, కె.వి గోపాలరావు, మహిళా సంఘం నాయకులు, పరసా లక్ష్మి, కొడాలి సుజాత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, పి. పవన్ కుమార్, తదితరులతోపాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ధనుర్మాసం సందర్భంగా శ్రీ వాసవి క్షేత్రంలో వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం



**(వి న్యూస్ మచిలీపట్నం):** పవిత్ర ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రములోని శ్రీ పద్మావతి అలివేలు మంగ వెంకటేశ్వర స్వామి వారి ఆలయము నందు శ్రీ స్వామి వారికి శ్రీ వాసవి క్షేత్ర ప్రధాన అర్చకులు శ్రీ స్వర్ణ సాయిబాబు నేతృత్వంలో గత నెల 17 నుండి ప్రారంభమై ఈనెల 14వ తేదీ వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిరోజూ శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు (భోగం) అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు ఇరవై రెండో రోజు శనివారం పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ (చిన్న) మంజులత దంపతులు మామిడి సత్యనారాయణ, రామకృష్ణ శ్రీ స్వామివారికి పద్దెనిమిది రకముల ద్రవ్యములతో అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకములు నిర్వహించారు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్న భక్తులకు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొల్లూరి చిన్న తీర్థ ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులు రామకృష్ణ జల్లూరు సత్యనారాయణ సభ్యులు మామిడి సత్యనారాయణ తుమ్మలపల్లి కేశవరావు ఆర్యవైశ్య ప్రముఖులు తమ్మన తాండవ కృష్ణ కొమ్మూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు

# మత్స్య కారులు మృతి



**(వి న్యూస్, కృత్తివెన్ను):** కృత్తివెన్ను మండలంలోని నిడమర్రు పంచాయతీ ఒర్లగొందితిప్ప గ్రామానికి చెందిన ఇద్దరు మత్యకారులు జగ్గయ్యపేట చేపల వేటకు వెళ్లి, చేపలు వేటాడుతుండగా చెరువులో నీరు అందక, ఇద్దరు మత్స్యకారులు మృతి. బస్వాని సత్యనారాయణ(52). తిరుమాని సత్యనారాయణ (45) దీంతో మత్స్యకార కుటుంబాలలో విషాదం చోటుచేసుకుంది.

# లొంగడు...బెదరడు...ఆగడు...చంద్రబాబు నాయుడు

## - 14 సంవత్సరాల ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత
## - తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు
## - రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్



**(విన్యూస్, రాయచోటి):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, టిడిపి జాతీయ కార్యదర్శి లోకేష్ బాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ యాత్రలను అడ్డుకోవడానికే వైసిపి ప్రభుత్వం జీవో నెంబర్. 1 తీసుకొచ్చిందని ప్రజలు భావిస్తున్నారని టిడిపి రాజంపేటపార్లమెంటరీ అధికార ప్రతినిధి వతన్ నిసార్ అన్నారు.శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన పోలీసు 30 యాక్టు జీవో నంబర్.1 భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రతిపక్ష నాయకుల ఉద్యమాలను అనగదొక్కడానికి రోడ్ షోలు, ర్యాలీలు నిషేధిస్తూ జీవో ఒకటి పోలీస్ 30 యాక్టు తీసుకురావడం ఇది దుర్మార్గపు చర్యగా ఆయన అభివర్ణించారు. రాష్ట్రంలో ఎన్ని ఆటంకాలు సృష్టించిన ప్రజలు చంద్రబాబు కు బ్రహ్మరథం పడుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన రాజకీయ పార్టీల దుష్టశక్తులు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, పన్నాగాలు పన్నినా, భయభ్రాంతులకు గురిచేయాలని చూసినా, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, ఎవరికి లొంగడు... బెదరడు... ఆగడు... నారా చంద్రబాబు నాయుడు అని వతన్ నిసార్ అన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్. 1 ని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన డిమాండ్ చేశారు.

# లోకాయుక్త ఫిర్యాదు మేరకు కుష్టు వ్యాధిగ్రస్తుడు కు పెన్షన్ మంజూరు



Late Justice Shri B. Subhashan Reddy
First Human Rights Commission Chairman, A.P
Lokayukta
Chief Justice of Kerala & Madras High Courts
Judge of the Andhra Pradesh High Court

**(వి న్యూస్ విజయవాడ):** పెన్షన్ మంజూరుకు వ్యాధిగ్రస్తులకు పట్ల కూడా వివక్ష చూపిన జన్మభూమి కమిటీలకు అధికారాలు ఇచ్చి స్థానిక సంస్థలకు అధికారాలనుకాల రాసిన గత ప్రభుత్వంఅని, సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలోతెలియజేశారు. కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు మండలం అంగలూరు గ్రామంలో మరీ దు శివయ్య కుష్టి వ్యాధిగ్రస్తుడు పెన్షన్ కొరకు ది .27. 12..2016లో కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయంలోఆర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. అప్పుడు జిల్లా కలెక్టర్ జన్మభూమి కమిటీలను నేను ఏమి చేయలేనని వ్యాధిగ్రస్తుడుకు చెప్పడం జరిగిందని ,ది .3.4..2017 సంవత్సరంలో సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ లోకాయుక్త ఫిర్యాదు మేరకు అప్పటి జిల్లా కలెక్టర్ వికలాంగుల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కు వ్యాధిగ్రస్తుడు ఆర్థిక స్థితిగతులపైవిచారణకు ఎంక్వైరీ వేశారన్నారు. అప్పటి లోకాయుక్త జస్టిస్ బి.సుభాషిని రెడ్డి కుష్టు వ్యాధిగ్రస్తుడు మరీ దుశివయ్యకు పెన్షన్ మంజూరుకు ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ,ఒక ప్రకటనలో సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలియజేశారు.

# నవ కాంతి ద్వారా నీటి ఎద్దడి నివారణ



**(వి న్యూస్ మచిలీపట్నం):** పేదల నీటి అవసరతలు తీర్పు టకు నవ కాంతి సొసైటీ వారు గూడూరు వద్దగల పటాన్ పేట , తుమ్మలపాలెం, గోకవరం వద్దగల సతైనపాలెం లో బోరింగ్ పంపులు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమములో సొసైటీ సెక్రటరీ పల్లికొండ. మణిలాల్, సురేశ్ బాబు, అనిల్ కుమార్, రవికుమార్, మెరిట్ బాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెనాలిలో భారీ ర్యాలీ నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం

## - మండల్ ఉద్యమం టు బీసీ హక్కుల కోసం చైతన్య ర్యాలీ



**(వి న్యూస్ తెనాలి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలపై అఖిలపక్షం వేసి చర్చించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు డిమాండ్ చేశారు. బీసీల సమస్యలపై పట్టణంలోని చినరావూరు పార్కు నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలు కేవలం ప్రభుత్వాలకు ఓటు బ్యాంకు గానే ఉపయోగపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ పార్టీ చూసినా బీసీలే వెన్నెముక అని చెప్పుకుంటూ, వారికి మొండి చేయి చూపడం ఆనవాయితీగా మారుతుందన్నారు. బిసిల సమస్యలపై పోరాటానికి తెనాలిలో నాంది పలికిన ర్యాలీకి 22 బీసీ సంఘాలు, 8 రాష్ట్రాల ప్రభుత్వాలు మద్దతు తెలిపాయని చెప్పారు. తెనాలి కేంద్రంగా ప్రారంభించిన ఈ ర్యాలీ రాష్ట్రంలోని జిల్లాలకు విస్తరింప చేస్తామన్నారు. బీసీ గళం వినిపిస్తామని, రానున్న ఎన్నికల్లో ప్రతి జిల్లాలోనూ బీసీలకు మూడు అసెంబ్లీ స్థానాలను కేటాయించే విధంగా పోరాడుతామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీల సమస్యలను పరిష్కరించేంతవరకు అవిశ్రాంతంగా పోరాడుతామన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు జన్నాదుల వెంకటేశ్వరరావు, మేడి బోయిన గంగా, వైఎస్ఆర్సిపి 19వ వార్డు కౌన్సిలర్ కుర్ర సుజాత, వైఎస్ఆర్సిపి నాయకులు తట్టుకూళ్ళ అశోక్ యాదవ్, డిపి యాదవ్, పెసర్లంక రమణ రమణ బీసీ నాయకులు మునిపల్లి ప్రసాద్, యస్ గురుబ్రహ్మం, జి వెంకటేశ్వరావు, రవిశంకర్, కేశవ రాయుడు, బి శ్రీనివాసరావు, మునిపల్లి శ్రీకాంత్ ,వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బీసీ నాయకులు , తదితర నాయకులు .పొన్నెకంటి రమేష్ మాదిగ మాదిగ దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కిన్నెరా నాగరాజు మాదిగ రాష్ట్ర నాయకులు, పాల్గొన్నారు

# జాతీయ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్‌కు జక్కా



**(వి న్యూస్ గుంటూరు):** గుంటూరు లక్ష్మీపురం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి 40 వ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో గుంటూరు జిల్లా టీం తరఫున ప్రాతినిధ్యం వహించిన 55ం ఏజ్ కేటగిరి లో జావెలిన్ త్రో లో మొదటి స్థానం, హై-జంప్ లో 3 వ స్థానం పొంది జాతీయ వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ కు పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ ఎంపికయ్యారు.

Owned by EDITOR and Publisher: PREM NATH THOKALA, 26/152, Buttaipet, Machilipatnam, Krishna Dist.,Printed at Sri Lakshmi Ofset Printer binders, D.no : 32-26-126/13, opp BSNL Bhavan, Chuttagunta, Vijayawada-4. ph:08672 227347.,cell 9848667347 - RNI NO: APTEL/2015/65279